20న ఢిల్లీలో రైతుల నిరసనకు తరలిరండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దేశ రాజధాని నగరం ఢిల్లీలో ఈనె 20న ఎఐకెంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొని బలమైన గొంతుకను వినిపించి, జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వెంకటాచలపతి నాయుడు, పోరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లి పట్టణంలో ఎఐకెంఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి గౌరవ అతిధిగా హైదర్ ఖాన్, ఉపాధ్యక్షులు వెంకటరమణ నాయుడు, జాయింట్ సెక్రటరీ పోసుపాటి వెంకటరమణం హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రైతులు, రైతు కూలీల సమస్యలపై నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయూలని, రైతులు భూమిలేని వ్యవసాయ కూలీలందరి రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు సురేందర్ రెడ్డి,నారాయణ, వెంకటరమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నీతి నిజాయితీకే పట్టం కట్టాలి

యువగళం పాదయాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్, హాజరైన ప్రజానీకం

- 'చింతల' రెండు సార్లు గెలిచినా ప్రజలకు చింతే
- అజమాయిషీ అంతా నలుగురు రెడ్లదే
- 2 వందల ఎకరాల అవినీతిని బయట పెట్టింది నల్లారి కిషోర్
- ఫేక్ పాలనకు స్వస్తి పలుకుదాం
- యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-పీలేరు

ప్రస్తుతం ఈ రాష్ట్రంలో తాము చేపట్టినది ధర్మ యుద్ధమని, ఇందులో నీతి, నిజాయితీకే ప్రజలు పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు పేర్కొన్నారు. పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డి రెండుసార్లు గెలిచినా నియోజకవర్గ ప్రజలకు చింతలే మిగిల్చారే తప్ప ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కేవలం ఆయన అధికార ఎమ్మెల్యే మాత్రమేనని ఇక్కడ ఆజమాయిషి చలాయిస్తోంది పాపాల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, హరీష్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. ఆదివారం పీలేరు – చిత్తూరు మార్గంలోని భాస్కర్ ఐటిఐ సమీపంలో ఏర్పాటు చేసిన యువగళం పాదయాత్ర సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో కేవలం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే బాగుపడ్డారని వాపోయారు. నియోజకవర్గంలో రూ.600 కోట్ల వారిలో వారు భాగస్వాములను తెలిపారు. పింఛ, బహుద, అన్నమయ్య ప్రాజెక్టుల పరిధిలో ఇసుకను దోపిడీ చేసి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. పీలేరు మండలంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులైన వైసీపీ నాయకులు రూ. 500 కోట్లు విలువ చేసే 2వందల ఎకరాల భూమిని రాజేస్తుంటే దాన్ని బయట పెట్టింది తమ యువ నేత పీలేరు నియోజకవర్గం బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అని గుర్తు చేశారు. పీలేరులో 20 ఎకరాల ఏపీఐఐసీ భూములు ఉన్నాయని తాము అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పీలేరు, మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలను కలిపి మదనపల్లి జిల్లాను తీసుకొస్తామన్న హామీ కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన మాటతప్పి ఫేక్ జగన్మోహన్ రెడ్డిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ అనుసరిస్తూ పెండింగ్‌లో ఉన్న 2 లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారని, ఇప్పటివరకు వాటి ఊసే లేదని విమర్శించారు. అలాగే 2000 కానిస్టేబుల్ పోస్టు, మెగా డిఎస్‌ని కూడా నిర్వహించలేదని కూడా నిర్వహించలేదని ఆరోపించారు. 45 ఏళ్ల వయస్సు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తామని మాట మార్చారని విమర్శించారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మఒడి ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ మాట కూడా తప్పారని కూడా గుర్తు చేశారు. నెలవారి జీతాలు కూడా వారికి సరిగ్గా అందడం లేదని ఆరోపించారు. పోలీసులకు 4 సరెండర్లు, 8 టిఏ, డిఏ లు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చేవారని విమర్శించారు. టిడిపి పాలనలో 40,000 పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో ఒక్క అంతర్జాతీయ సంస్థ కూడా పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు రాలేదని పేర్కొన్నారు. వచ్చిన వారు కేవలం గిఫ్టుల కోసమే వచ్చారని ఎద్దేవా చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ కంపెనీ ఖాతాలో కనీస నిధులు లేకున్నా వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతామంటూ ముందుకొస్తే దానికి 25 వేల ఎకరాల భూమిని కేటాయించడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిద్ధం కావడం దురదృష్టకరమని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన హత్యల్లో 10 మంది మైనార్టీలు హతమయ్యారని, వారిపై 46 దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. రాష్ట్రంలోని 175 స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మెజార్టీ అందించి నారా చంద్రబాబు నాయుడును మరోసారి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసుకున్నారు.

అడుగడుగునా జననీరాజనం

పీలేరు చేరుకున్న యువగాలం పాదయాత్రకు జనం నీరాజనం పట్టారు. యువ నాయకుడు లోకేష్ బాబుకు తెలుగు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. యువత జేజేలు పలుకుతూ ఆయన వెంట నడిచారు. యువగళం యాత్రలో లోకేష్ బాబు స్థానిక నాలుగో రోడ్ల కూడలిలో తెలుగు మహిళలతో మాట్లాడారు. అలాగే అంబేద్కర్ సర్కిల్లో ముస్లిం మైనార్టీ ప్రజలతో మాట్లాడారు. అదేవిధంగా అజంతా మెట్టపై, మదనపల్లి టర్నింగ్ లో, రైల్వే స్టేషన్ సమీపంలో, డిగ్రీ కళాశాల వద్ద కూడా ఆయన ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆయన వెంట రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని టిడిపి నాయకులు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం తెల్పుతున్న నారా లోకేష్

అక్రమాలను ప్రశ్నిస్తే షోకాజ్ నోటీసులా?

- ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన జిల్లా విద్యాశాఖాధికారి అక్రమాలను ప్రశ్నిస్తే ఉపాధ్యాయ సంఘ నాయకులకు షోకాజు నోటీసులు జారీ చేయడం దారుణమని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ విమర్శించారు. ఆదివారం యుటిఎఫ్ భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాటులో ఇష్టారాజ్యాంగా వ్యవహరించిన విద్యాశాఖాధికారిని ప్రశ్నించిన యుటిఎఫ్ నాయకులకు, అదేవిధంగా ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే కారణాన్ని చూపి మరికొంతమంది ఉపాధ్యాయ సంఘం నాయకులకు జిల్లా విద్యాశాఖాధికారులు షోకాజు నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ఇటీవల విద్యాశాఖాధికారులు ఏదో ఒక కారణంతో ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే పాఠశాలల తనిఖీల పేరుతో ఒకపక్క ఉపాధ్యాయులను వేధిస్తూ, మరో పక్క ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే సాకు చూపి ఉపాధ్యాయ సంఘ నాయకులకు షోకాజు నోటీసులు జారీ చేసి వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. జరగని దానిని జరిగినట్లు సృష్టిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారంటే ఉపాధ్యాయ సంఘాల పట్ల వారి కక్ష సాధింపు చర్యలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా,రూటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సయ్యద్ ఇగ్బాల్ మాట్లాడుతూ పాఠశాలలలోని మిగులు ఉపాధ్యాయులను, సబ్జెక్టు కన్వర్షన్ ఉపాధ్యాయులను అవసరమైన చోట సర్దుబాటు చేయాలని పాఠశాల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఆ మేరకు సీనియారిటీ ప్రాతిపదికన కౌన్సిలింగ్ నిర్వహించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాల్సి ఉండగా, జిల్లా విద్యాశాఖాధికారి అందుకు భిన్నంగా పైరవీలకు తలొగ్గి తన ఇష్టారాజ్యంగా నియమకాలు చేపట్టారని విమర్శించారు. విద్యాశాఖాధికారి వైఖరి వల్ల సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోవడంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పని సర్దుబాటును సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాల్సిందిగా యుటిఎఫ్ నాయకులు ప్రాతినిధ్యం వహిస్తే సమస్యను సామరస్యంగా పరిష్కరించాల్సిన డిఇఒ అందుకు భిన్నంగా నాయకులను ఛాంబర్ నుంచి బయటకు వెళ్ళమనడం తగదన్నారు. డిఇఒ వైఖరి నిరసిస్తూ ఆందోళన చేపడితే పోలీసులను పిలిపించడంతోపాటు, తప్పుడు ఆరోపణలు చేస్తూ షోకాజు నోటీసులు జారీ చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. తక్షణమే ఉపాధ్యాయ సంఘ నాయకులకు ఇచ్చిన షోకాజు నోటీసులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అబ్దుల్లా, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే సాకుతో ఉపాధ్యాయ సంఘాలను వేధించడం సబబు కాదన్నారు. అభ్యర్థులను ప్రతిపాదిస్తూ, బలపరుస్తూ ఓటర్లు సంతకం చేయాల్సి ఉన్నప్పుడు ఓటర్లుగా ఉన్న ఉపాధ్యాయులు హాజరుకాకుండా ఎలా ఉంటారో ప్రభుత్వం, విద్యాశాఖాధికారులే సమాధానం చెప్పాలన్నారు. అధికారులు వేధింపులు మానకపోతే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖాధికారి అక్రమలపై జిల్లా కలెక్టర్‌తో పాటు, పాఠశాల విద్యా కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

కాలేయ వ్యాధులు ప్రమాదకరం

కడప అర్బన్ : ఏ మాత్రం ముందస్తు సూచన లేకుండా వచ్చే వ్యాధులు కాలేయ సంబంధ వ్యాధు లని, వీటిని నయం చేసుకోవడం కంటే జీవన పయనంలో రాకుండా నివారించుకోవడమే సరైన పద్ధతి అని ప్రముఖ హైదరాబాద్ అపోలో వైద్యులు, జాతీయస్థాయిలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు అన్నారు. ఆదివారం ఎల్ఐసి సభా భవనంలో ఏర్పాటు చేసిన 'హెల్త్ టాక్' కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ ఆయన ప్రసంగించారు. మితమైన ఆహారం, సరైన వ్యాయామం, అప్పుడప్పుడు ఇతర పరీక్షలతో పాటు కాలేయ సంబంధమైన పరీక్షలు, హెపటైటిస్ బి వాక్సినేషన్, తాగుడు వంటి దురలవాట్లకు దూరంగా ఉండడం అవసరమన్నారు. మిగతా వ్యాధుల్లాగా ముందస్తు సూచనలు ఉండవని, కాలేయ వ్యాధిగ్రస్తులు చివరి దశలో వైద్యుడిని సంప్రదించి ప్రాణం మీదికి తెచ్చుకుంటారని అన్నారు. ఎల్ఐసి ఎస్‌డిఎం కె.గిరిధర్ మాట్లాడుతూ ఎల్ఐసి విక్రయిస్తున్న ఆరోగ్య బీమా పాలసీలకు మంచి ఆదరణ ఉందని అన్నారు. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరం బీమా లక్ష్యాలను నెరవేర్చే కృషిలో ఎల్ఐసి ప్రతినిధులు నిమగ్నమై ఉన్నారని, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆఫీస్ సేవల విభాగం మేనేజర్ సత్యనారాయణ సాహు, టీవీ నరసింహారావు, దివాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి- రాజంపేట అర్బన్

ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని, పిఆర్‌టియు నాయకులు శ్రీనివాసులు రాజుపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి నరసింహ దిఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో వైసిపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.రామచంద్రారెడ్డికి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రవీంద్రారెడ్డికి మద్దతుగా బహిరంగంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటున్న శ్రీనివాస్ రాజు, మజాహరుల్ హక్, జక్రియ బాషలు ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒకవైపు ప్రభుత్వ సొమ్మును జీతాల రూపంలో తీసుకుంటూ ఆ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ప్రచారంలో పాల్గొన్న వారి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి సదరు విషయాన్ని చూసీ చూడనట్లు వ్యవహరించడంలో మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాలను బెదిరించి షోకాజ్ నోటీసులు ఇవ్వడం, మరి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు వైసిపికి అనుకూలంగా ప్రచారం చేస్తే చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఆత్మీయ అభినందన సభ

ప్రజాశక్తి-పీలేరు

. ఆదివారం పీలేరు పట్టణ శివారులోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో ఇటీవల పార్టీ పదవులు పొందిన ఆరుగురు నాయకుల కోసం అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ షేక్ హబీబ్‌బాష, వైసిపి జిల్లా అధ్యక్షులు సి. చిన్న ఎల్లప్ప, జిల్లా మహిళా అధ్యక్షురాలు కె. మహత ఆనంద్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఆనంద రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు ఎం. రవీంద్ర, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు రెడ్డప్పను ఎమ్మెల్యే, ఇతర నాయకులు అభినందించి, సన్మానించి, సత్కరించారు. కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇగ్బాల్ అహ్మద్ ఖాన్, డిసిసిబి డైరెక్టర్ హరీష్ రెడ్డి, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

26 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

ప్రజాశక్తి - రాయచోటి

మండల పరిధిలోని చెన్నముక్కపల్లిలో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం కంటి వైద్య శిబిరంలో 26 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, యర్రా వారిపాలెం, కేవీ పల్లి, కదిరి, ఎన్‌పి కుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 70 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. అందులో అర్హులైన 26 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, ఏపీఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎన్నికల పరిశీలకులు రాక

కడప : కడప, అనంతపురం, కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు ఈనెల 6వ తేదీ సోమవారం కడప జిల్లాకు రానున్నారని కలెక్టర్ వి విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్ , డిఎడి డాక్టర్ పోలా భాస్కర్, దేవాదాయశాఖ కమిషనర్ ఎం. హరి జవహర్ లాల్ వస్తారన్నారు. కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్‌పిలతో కలసి ఎన్నికల నోడల్ అధికారులతో వారు కడప కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహిస్తారన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.జె. వెంకటేష్

సమ్మిట్‌తో ఏపీకి ఒరిగింది శూన్యం

- రూ. 135 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విశాఖపట్నం వేదికగా ఏపీ ప్రభుత్వం రెండు రోజులపాటు నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహణతో ఒరిగిందేమీ లేదని దాదాపు రూ. 135 కోట్లపైగా ప్రజాధనం దుర్వినియోగమైందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు. ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైజాగ్ వేదికగా గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహించారని, అప్పుడు విదేశీ పెట్టుబడిదారులు రూ. 16 వేల కోట్ల ఎంఒయులు కుదుర్చుకుని పరిశ్రమలు పెట్టారని చెప్పారు. నేడు అవి సత్ఫ లితాలు ఇస్తున్నాయని గుర్తు చేశారు. ప్రత్యేకహోదా పేరుతో ఒకవైపు సమ్మిట్ నిర్వహిస్తుంటూ మరో వైపు అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ధర్నా చేసి శాంతిభద్రతలు సమస్యను లేవనెత్తారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలలో ప్రచారం నిర్వహించిన ఐ ప్యాక్ టీం గ్లోబల్ సమ్మెట్‌కు సూటు, బూటు వేసి ఇన్వెస్టర్లుగా వచ్చారని ఎద్దేవ చేశారు. ఈ ఐపాక్ టీం పెట్టుబడిదారును మరిచి పోయి భోజనాలు దగ్గర తోసుకోవడం, గిఫ్ట్ ప్యాకులకు ఎగబడడం చూసిన ప్రజలు ముక్కున వేలువేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. లక్షల కోట్లు పెట్టుబడిదారులు ఎవరైనా భోజనాల కోసం కొట్టుకుంటారా అని సూటిగా ప్రశ్నించారు. ఇదంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టడానికేనని, కనీసం రూ. 1000 కోట్ల రూపాయల పెట్టుబడులు కూడా సాధించలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్ చౌదరి, మహిళ నాయకులు విజయమ్మ పాల్గొన్నారు.

యువగళంలో పాల్గొన్న పఠాన్ ఖాదర్‌ఖాన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర ప్రస్తుతం అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఆదివారం ఈ పాదయాత్రలో మదనపల్లి పట్టణానికి టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, టిడిపి జాతీయ నాయకులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి నారా లోకేష్ వెంట నడిచారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనంలా సాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు,యువత భవిష్యత్తు కోసమే ఈ పాదయాత్ర సాగుతోందన్నారు. ప్రజల కష్టాలను నేరుగా ఆలకిస్తూ యువనేత ముందుకు సాగుతున్నారని,ఆయనతో కలిసి పాదయాత్ర చేయడం జీవితంలో మర్చిపోలేనన్నారు. తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లిలో నారా లోకేష్‌కు 5వేల మంది ముస్లిం సోదరులతో అఖండ స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

పాదయాత్రలో పఠాన్ ఖాదర్‌ఖాన్

నారా లోకేష్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

నారా లోకేష్‌ను అన్నమయ్య జిల్లా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాయచోటి మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాషా అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే నిష్ణాతులైన కమిటీతో ప్రజల అభిప్రాయాలను సేకరించి, భౌగోళికంగా పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు అనుకూలంగా ఉండే రాయచోటి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. నూతన జిల్లాలుగా ఆవిర్భావం అయినప్పటి నుంచి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే క్రమంలో జాతీయ రహదారులను తెప్పించారని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం మదనపల్లి –వాయల్పాడు సమీపంలోనూ రాయచోటి ప్రాంతంలోనూ పీలేరు, రాజంపేట రైల్వేకోడూరు, తంబల్లపల్లి ప్రాంతాలకు అనుకూలంగా ఉండేలా వేల ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరిస్తారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న 14 సంవత్సరాల కాలంలో జిల్లాలు కాదు కదా కొత్త రెవెన్యూ డివిజన్ ను కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. బాబును ఎమ్మెల్యేగా గెలిపిస్తూ వస్తున్న కుప్పం నియోజకవర్గం రెవెన్యూ డివిజన్‌గా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. జనం లేని పాదయాత్రతో లేనిపోని అబద్దాలుచెప్పి ప్రజలను మభ్యపెడితే వచ్చే ఎన్నికల్లో మరో మారు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రశాంతంగా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న అన్నమయ్య జిల్లాలో జిల్లాల విభజన పేరుతో చిచ్చు పెట్టాలని చేస్తున్న ప్రయోగాలు ఫలించవు అని తెలిపారు. అన్నమయ్య జిల్లా ఏర్పాటులో సలహాలు పాటించి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్ని ప్రచారాలు చేసినా, తప్పుడు హామీలు గుప్పించినా మద్దతు ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు.

మాట్లాడుతున్న ఫయాజ్‌బాష

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి

శ్రీ చైతన్య పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి బాగా కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏజీఎం రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం ప్రిన్సిపల్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ముందుగా అభినందనలు తెలిపారు. పరీక్షలు బాగా రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా కష్టపడి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగానే 9వ తరగతి చదివే విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఫొటో ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. చివరగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, డీన్ వెంకట సుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్ ఛార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్‌ఛార్జి కస్తూరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు

రాజ్యాధికారం సాధించాలి

- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి పిలుపు

ప్రజాశక్తి - కడప అర్బన్

బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం బహుజన సమాజ్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, కో–ఆర్డినేటర్ ఆర్జే మలికల్, ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్సిరాం ఆశయాలను బహుజన ప్రజలలోకి తీసుకెళ్లి బహుజన ప్రజలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలందరూ ఏకమైతే ఈ రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రావడం చాలా సులువని చెప్పారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జులుగా సగిలి గుర్రప్ప, దానం, జిల్లా అధ్యక్షులుగా డి.ఎస్. జయరాం, ఉపాధ్యక్షులుగా బాలచంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఓబయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా రాజగోపాల్, కోశాధికారిగా ప్రకాశం నియమించారు. సమావేశంలో కమలాపురం అసెంబ్లీ అధ్యక్షులు రాజన్న, మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు నాగార్జున, ప్రొద్దుటూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆనందరావు, మైదుకూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి నాగయ్య, బిఎస్‌పి నాయకులు నాగరాజ్, డాక్టర్ మునిశేఖరం, మైదుకూరు అసెంబ్లీ కోశాధికారి చెన్నయ్య, పాల్గొన్నారు.

ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలు

ఉపాధి పనులు ముమ్మరం

ప్రజాశక్తి-కలకడ

మండలంలో ఉపాధి పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సంబేపల్లి మండలం సోమవరం పంచాయతీ అగ్రహారంలో సుమారు 30 మంది కూలీలు ఉపాధి పనులను నిర్వహించడం విశేషం. స్థానిక పాలకుంట చెరువు సమీపంలో ఉన్న కాలువ పనులను చేస్తూ లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. ఉపాధి పనులతో కూలీలకు చాలా లబ్ధి చేకూరుతున్నట్లు కూలీలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా పనులు ఏమీ లేకపోవడంతో ఈ పనుల ద్వారా మాకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. రోజుకి సుమారు రూ.200లు కూలీ వస్తుందని మెట్లు షర్మిల, ఆసియాలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మదనమోహన, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అడవికి నిప్పు మానవాళికి ముప్పు

ప్రజాశక్తి-కలకడ

అడవికి నిప్పు పెట్టడం వలన మానవాళికి ముప్పు ఏర్పడక తప్పదు. మండలంలోని స్థానిక కోన, నడిమిచర్ల పంచాయతీలకు మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి మంటలు ఏర్పడ్డాయి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించడానికి అగ్గిపులను ఉపయోగించి నిర్లక్ష్యంగా పడవేయడంతో ప్రస్తుతం ఉన్న ఎండల కారణంగా గడ్డి ఎండిపోవడంతో మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నుండి ఆదివారం రాత్రి అంతా అడవి ప్రాంతం అంతా కాలి బూడిదయ్యాయి. పశుగ్రాసం ఉపయోగపడే గడ్డి సైతం కాలిపోవడమే గాక ,అడవి ప్రాంతంలో ఉన్న వన్యప్రాణులు, సర్పాలు అగ్నికి ఆహుతి కావలసి వచ్చిన దుస్థితి ఏర్పడింది. ఇంత జరుగుతున్నా అటవీ సిబ్బంది మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలువురు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైన అటవీశాఖ అధికారులు స్పందించి అడవికి నిప్పులు ఏర్పడిన వెంటనే మంటలు ఆర్పేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవోపేతంగా పొంగల్లు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని భువనగిరి పల్లె గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు పొంగళ్ల కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు పూల హరిప్రసాద్, నామాల రాజా, కావేరి గారి వెంకటరమణ, కంబాయి గారి సుబ్బ నరసయ్య, మన్నేరు లక్ష్మీనరసయ్య, కొమ్మూరు సుబ్బ నరసయ్య గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గంగమ్మ, ఎల్లమ్మ, కనకదుర్గమ్మ, అంకాలమ్మలకు ఆదివారం విశేష అలంకరణలు చేసి అభిషేకము, కుంకుమార్చన నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం మహిళలు పొంగుబాళ్లతో దేవతలను భక్తిశ్రద్ధలతో అర్చించారు. అనంతరం విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏటా శివరాత్రి అనంతరం మూడవ ఆదివారం భువనగిరి పల్లి గ్రామానికి నలువైపులా ఉన్న గ్రామదేవతలకు పొంగుబాలు పెట్టుకుని భక్తిశ్రద్ధలతో అర్చించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది.

నేడు రెండు చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

సామకోటవారి పల్లి పంచాయతీ పరిధిలోని రెండు చేపల చెరువులకు సోమవారం ఉదయం స్థానిక సచివాలయం వద్ద ఎంపిడిఒ లీలా మాధవి, సర్పంచ్ మహదేవరెడ్డి ఆధ్వర్యంలో మరల వేలంపాటను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగమల్లి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరరాఘవుల చెరువు, చవటరాజుకుంట చెరువులకు వేలంను నిర్వహిస్తున్నామని చెప్పారు. జనవరి 25న నిర్వహించిన వేలంలో వీరరాఘవుల చెరువును వై.రమణారెడ్డి రూ.31,500లు దక్కించుకోగా, చవటరాజు కుంట చెరువును సి.మల్లేశ్వర స్వామి రూ.34,500లు కాగా వీరు ఇప్పటివరకు డబ్బులు కట్టలేదని, రెండవ పాటాదారులు కూడా ఆసక్తి చూపకపోవడంతో రెండు చెరువులకు మరువేలం పాటను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొని చెరువులను దక్కించుకోవచ్చని తెలిపారు.

భక్తులతో పోటెత్తిన నల్ల గంగమ్మ ఆలయం

ప్రజాశక్తి-కలకడ/సంబేపల్లి

నల్ల గంగమ్మతల్లి మూలవిరాట్

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన సంబేపల్లె గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం ఉదయం వేళ నుంచే భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి విశేష పూల అలంకరణలు చేశారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి పొంగల్లు పెట్టి మొక్కుబడులు చెల్లించారు. అనంతరం గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నలంగమ్మ తల్లి మమ్మల్ని చల్లగా చూసి దీవించాలి తల్లి అంటూ ముక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

పాదయాత్రకు ద్విచక్ర వాహనాల్లో ర్యాలీగా వెళుతున్న టిడిపి నాయకులు

పాదయాత్రకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-కలికిరి

పీలేరులో నిర్వహించే లోకేష్ యువగళం పాదయాత్రకు కలికిరి నుండి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అనుచరులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం పీలేరుకు చేరుకున్న లోకేష్‌కు నల్లారి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి ఘన స్వాగతం పలికారు. కలికిరి నుండి ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనీఫ్ ఆధ్వర్యంలో యువకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు నిజం ఆధ్వర్యంలో 16 గ్రామ పంచాయతీల నుండి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరమణారెడ్డి, ధరణి సత్యనారాయణ రెడ్డి, ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అగస్తీశ్వర, మధురెడ్డి, సిద్దయ్య, శ్రీనివాస్ వర్మ, మండల ఉపాధ్యక్షుడు రెడ్డి అప్పరెడ్డి, మాజీ ఎంపిటిసి మోహన, పురుషోత్తం రెడ్డి, కరుణాకర, వై మునీంద్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బిస్మిల్లా షా ఖాద్రి దర్గా గంధోత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిద్ధవటం పరకోటలో వెలసి ఉన్న చారిత్రాత్మకమైన హజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గా 258వ గంధోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా మగ్దూం పీర్ ఖాద్రి సాహెబ్ దర్గాలో పూల చాదర్లు సమర్పించి, ఫ్రైజా ఫాతెహా చేసి ప్రార్ధనలు చేశారు. అలాగే వంశపార్యంపరంగా జవహర్ బాషా ఖాద్రి ఇంటి నుండి ఊరేగింపుగా గంధం కళశాన్ని తీసుకొచ్చి దర్గాలో సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ముస్లిం ప్రముఖులు, భక్తాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, దర్గాలో ప్రార్ధనలు నిర్వహించారు.

శాంతిరథంతో అందరికీ సేవలు

ప్రజాశక్తి-గాలివీడు

మానవతా సంస్థ 2004 సంవత్సరంలో ఏర్పడి రాష్ట్రంలో 26 జిల్లాల్లో 100 మండలాలలో సంస్థ విస్తరించిందని సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాలురు ఉన్నత పాఠశాల ఆవరణంలో శాంతిరథం దాత జోగిరెడ్డి లలితమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు విజయభాస్కర్ రెడ్డి గాలివీడుకు శాంతిరథం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ సేవలను విరివిగా సద్వినియోగం చేసుకుని సేవలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గాలి శ్రీనివాసులు, సంస్థ అధ్యక్షులు సుబ్బిరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, డైరెక్టర్ కానాల శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, రెడ్డన్న దామోదర రామ్మోహన్ నాయుడు, మాదాసి వెంకటప్ప, మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, చెంగల్ రాజు పరిమిరెడ్డి విశ్వనాథరెడ్డి, మండల సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

జెండా ఊపి శాంతి రథాన్ని ప్రారంభిస్తున్న రామచంద్రారెడ్డి

సర్పంచ్‌కు గ్రామస్తుల అభినందన

తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-చిన్నమండెం

తన సొంత నిధులతో గ్రామంలో మౌళిక వసతులు ఏర్పాటు చేసిన సర్పంచ్ నజీర్‌బాషాను గ్రామస్తులు ప్రశంసించారు. మండలంలోని మల్లూరు గ్రామంలో మల్లూరు తిరుణాల ఈనెల 7, 8వ తేదీలలో జరుగుతుంది. ఈ సందర్భంగా భక్తులకు, గ్రామస్తుల సౌకర్యార్థం మల్లూరు సర్పంచ్ నజీర్‌బాషా తన సొంత నిధులతో వీధిలైట్లు పునరుద్ధరణ, ప్రతి ఇంటికి పైప్‌లను మంచినీటి సరఫరా ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు లేనప్పటికీ ప్రజాసేవకు తన సొంత ఖర్చులతో మౌళిక వసతులు కల్పించానని తెలిపారు. నాపై నమ్మకంతో ప్రజలు సర్పంచ్‌గా గెలిపించి నందుకు వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విద్య నేర్పిన ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993లో10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అల్లాడుపల్లెలోని టిటిడి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం, ప్రస్తుతం వారిని చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన విద్యార్థులను చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి, జాన్, పుల్లారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

'ఉజ్వల భవిష్యత్ కోసం చదవండి'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా ఉజ్వల భవిష్యత్ కోసం చదవాలని జీవనజ్యోతి విద్యాసంస్థల చైర్మన్ గురుదేవ్ రామ్‌రెడ్డి సూచించారు. స్థానిక టికెఆర్ జీవనజ్యోతి హైస్కూల్‌లో ఆదివారం 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై.అమర్నాథ్‌రెడ్డి, చైర్మన్ గురుదేవ్ రామిరెడ్డి, టికెఆర్ పాఠశాల ఫౌండర్ సదా శివానందరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా వై.అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో అవగాహన చేసుకుంటూ చదివితే ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. భవిష్యత్‌కు పదవ తరగతి ఫలితాలు పునాది లాంటివన్నారు. ఎంత బాగా పునాది వేసుకుంటే విద్యార్థి భవిష్యత్ అంత బాగుంటుందన్నారు. సదా శివానందరెడ్డి, గురుదేవ్ రామిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు డి.చిన్న గురుశేఖర్ యాదవ్ మాట్లాడుతూ చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు

మాట్లాడుతున్న కరస్పాండెంట్ వై.అమర్‌నాథ్‌రెడ్డి

తీసుకొచ్చేలా చదవాలన్నారు. పది సంవత్సరాల పాటు చదివిన విద్యకు ప్రతిఫలమే ఈ పదవ తరగతిలో మీరు సాధించే మార్కులన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

నక్కలదిన్నె రోడ్డుకు మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నక్కలదిన్నె-వెదురూరు గ్రామాల మధ్య అధ్వానంగా ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టారు. కొన్ని నెలలుగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో స్పందించిన అధికారులు సమస్యను గుర్తించి, మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. నక్కలదిన్నె నుంచి తిప్పిరెడ్డిపల్లి గ్రామం వరకు రూ.9 లక్షలతో మరమ్మత్తులు చేపట్టినట్లు ఎఇ దాదాబాషా తెలిపారు. జెసిబితో దెబ్బతిన్న ప్రదేశాలను తవ్వి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. కొన్ని రోజులుగా దెబ్బతిన్న రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాల పాలయ్యారు. ప్రస్తుతం రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హెల్మెట్, సీటు బెల్టు ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

స్పెషల్ డ్రైవ్‌లో 262 కేసులు : ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్

ప్రజాశక్తి - కడప అర్బన్

హెల్మెట్, సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. వీటిని ధరించడం వల్ల విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌పై ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామసభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతోపాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. కార్లు, జీపులు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలన్నారు. బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతోపాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన తెస్తున్నామన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. తద్వారా ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటుందన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం చోటు చేసుకుంటే ఆ కుటుంబాలు ఆసరా కోల్పోయి రోడ్డున పడుతున్నాయనేది గుర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రహదారి భద్రతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్‌పి వివరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఆయన కోరారు. ఆదివారం స్పెషల్ డ్రైవ్‌లో 262 కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో హెల్మెట్ లేని కేసులు 214, సీట్ బెల్ట్ ధరించని వారిపై 48 కేసులు పెట్టామన్నారు.

నరేంద్రశర్మకు సామవేద శిఖామణి బిరుదు

ప్రజాశక్తి-చాపాడు

అల్లాడుపల్లె దేవళాలులో వేద పండితునిగా ఉన్న వెలుతుర్ల నరేంద్రశర్మకు సువర్ణ కంకణం, సామవేద శిఖామణి బిరుదును ప్రదానం చేశారు. సర్ సివి రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆది వారం రుద్రాక్ష వైభవ ఆధ్యాత్మిక పీఠం వారు ఉగాది మహోత్సవ సంబరాల సం దర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. 8 రాష్ట్రాలకు చెందిన వివిధ రం గాలకు చెందిన నిష్ణాతులను సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవనంలో సన్మా నించారు. కార్యక్రమంలో భాగంగా అల్లాడుపల్లె గ్రామ నివాసియైన వెలుతుర్ల నరేంద్రశర్మ సామవేదానికి చేస్తున్న సేవకుగానూ వీరికి ఘనంగా సత్క రించారు. సినీనటుడు సుమన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ అవినాష్‌రెడ్డి రాక

ప్రజాశక్తి - చక్రాయపేట

స్థానిక కడప రోడ్డులోని మధురెడ్డి కల్యాణమండపలంలో సోమవారం ఉదయం వైసిపి గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు, సర్పంచులకు, ఎంపిటిసిలకు, పార్టీలోని ముఖ్య నాయకులకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి మాధవి బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి కోరారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం వారంతపు సాంస్కృ తిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. జి.రవీంద్రనాథ్ శర్మ సౌజన్యంతో మాస్టర్ సింహ డ్యాన్స్ స్టూడి యోస్, కడప వారి చిన్నారులచే జానపదం, వెస్టర్న్ నృత్య ప్రదర్శనలు నిర్వహిం చారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కడప అర్బన్ : నగరంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్య క్రమాలు ప్రేక్షకులను ఎంత గానో అలరించాయి. ఆది వారం శిల్పారామం కళా వేదికపై విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. మిస్బా మూవీస్ పద్మాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగాయి. సినీ, జానపద గీతాలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమాలను శిల్పారామం ఎఒ శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

క్రైం కార్నర్

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాలకృష్ణ తెలిపారు. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన బుక్యే రామునాయక్ గత నెల 27వ తేదీ నుండి కనిపించలేదని అతని భార్య నాగవేణి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.నాగవేణి గత వారం రోజులుగా తన బంధువులతో కలసి బంధువులు, స్నేహితుల వద్ద వెతికినప్పటికి భర్త ఆచూకీ తెలియక పోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

సైబర్ మోసానికి రూ.1.50 లక్షలు హాంఫట్

లబోదిబోమంటున్న యువకుడు

ప్రజాశక్తి-పుల్లంపేట

బాధిత యువకుడు అనిల్‌కుమార్

సైబర్ మోసగాళ్ల చేతిలో మరో యువకుడు బలయ్యాడు. రూ.1.50 లక్షలు పోగొట్టుకొని లబోదిబోమంటున్నాడు. మండల పరిధిలోని భావికాడపల్లి ఎగువపల్లెకు చెందిన బాసం అనిల్ కుమార్ సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇంటి జాగా తీసుకునేందుకు తన వేతనం నుంచి ప్రతి నెల కొంత మొత్తాన్ని కూడబెట్టుకుంటూ వచ్చాడు. అయితే శనివారం హెచ్‌డిఎఫ్‌సి పాన్ కెవైసి చేసుకోవాలంటూ తన చరవాణికి సందేశం వచ్చింది. కెవైసి అప్డేట్ చేసుకోకపోతే తన ఖాతాను బ్లాక్ చేస్తామని సందేశం రావడంతో లింకు తెరిచి వివరాలు నమోదు చేశాడు. అంతే తన ఖాతా నుంచి క్షణాలలో రూ 99,900 లు ఒకసారి, రూ 49,999 లు మరోసారి రెండు విడతలుగా తన ఖాతా నుంచి డబ్బులు మాయమయ్యాయి. ఇంతలో చేరుకుని విషయం అర్థం చేసుకున్న అనిల్ కుమార్ బ్యాంకు సిబ్బందికి సమాచారం అందించి తన ఖాతాను బ్లాక్ చేయించాడు. అంతర్జాలం ద్వారా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ప్రజాశక్తితో మాట్లాడుతూ ఇంటి జాగా తీసుకునేందుకు చెమటోడ్చి సంపాదించిన ప్రతి రూపాయి 2.50 లక్షలు కూడబెట్టుకున్నానని క్షణాలలో 1.50 లక్షలు దోచేశారని విలపించాడు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకొన్నారు.

నక్కలదిన్నె తాండాలో నాకాబందీలో డిఎస్‌పి కేశప్ప

500 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని నక్కలదిన్నె తండాలో నాకాబంది నిర్వహించి సుమారు 500 లీటర్ల నాటుసారా, 750 టెట్రా పాకెట్స్ కర్ణాటకమద్యం, రెండు బస్తాల నల్ల బెల్లం, పది బస్తాల పిడిఎఫ్ బియ్యం, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఆదివారం ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు మేరకు మదనపల్లి పట్టణంలో రానున్న శాసనమండలి ఎన్నికల దృష్ట్యా నాకాబంది నిర్వహించినట్లు తెలిపారు. అక్రమ మద్యం, అసాంఘిక శక్తులపై నిఘా క్రమంలో ప్రజల సహకారంతో పలు ఇళ్లలో సోదాలు నిర్వహించామని తెలిపారు. ఇప్పటికే చాలామార్లు నాటు సారా తయారీ, విక్రయాకేసులు నమోదు చేశామని ఇకనైనా తమ పద్ధతులు కొందరు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ దాడుల్లో టూ టౌన్ సిఐ ఎస్.మురళీకృష్ణ, ఎస్ఐలు జి.చంద్రమోహన్, హరిహర ప్రసాద్, చంద్రశేఖర్, సుధాకర్, ట్రాఫిక్ ఎస్ఐ రామాంజనేయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని దిన్నెపాడు పంచాయతీలోని దీన్నేమీదపల్లెకు చెందిన మేఘన(19) అనే వివాహిత ఆదివారం సూపర్ వాస్మల్ తాగి మృతి చెందినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. మృతురాలు మేఘన ఈ మధ్యకాలంలో వివాహమైందని కడుపునొప్పి ఎక్కువ రావడంతో సూపర్ వాస్మల్ తాగి తిరుపతిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ప్రమాదంలో మృతి చెందిన శివశంకర్

మండలంలోని కడప–తిరుపతి జాతీయ రహదారిపై కొత్త మంగంపేట వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఓబులవారిపల్లి మండలం ముదినేపల్లికి చెందిన మాచుపల్లి శివశంకర్ (21) అతని బావ తుంగవాళ్లపల్లికి చెందిన తుంగ శ్రీరాముల తో కలిసి తుంగవారి పల్లినుంచి పనిమీద రెడ్డిపల్లికి మోటారు బైక్‌పై బయలుదేరారు. అనంతరాజుపేట పంచాయతీ కొత్త మంగంపేటకు చేరుకో గానే ఎదురుగా వేగంగా వస్తున్న వాహనం అతనిని ఢీకొట్టింది. అనంతరం కడప వైపు వెళుతున్న ఆర్‌టిసి బస్సును కూడా ఢీకొంది. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీరాములు గాయపడ్డాడు. చిత్తూరుకు చెందిన పద్మనాభం, సురేష్ కారులోనే ఇరుక్కుపోయారు. స్థానికులు వారిని బయటికి తీసి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

చెత్తకు నిప్పంటించిన ఆకతాయిలు

ప్రజాశక్తి-ములకలచెరువు

పట్టణంలోని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్తచెదారం ఉండడంతో ఆకతాయిలు నిప్పంటించినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. వారి కథనం మేరకు రైల్వేస్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలంలో చెత్తచెదారం ఎక్కువ ఉండడంతో మంటలు అధికంగా వ్యాపించాయి. ఈ చెత్తచెదారం జాతీయ రహదారి పక్కనే ఉండడంతో వాహనదారులు, ప్రయాణీకులు ఇబ్బందులకు గురయ్యారు. అసలే వేసవి కాలం కావడంతో పొగ అధికంగా రోడ్డుపై వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసి భారీ ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టి మంటలను అదుపు చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కృష్ణయ్య, వీరభద్రరెడ్డి, చలపతి, అల్లాబకాష్ పాల్గొన్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 6 మార్చి 2023
5
వైఎస్ఆర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజును గెలిపించాలి

పెండ్లిమర్రి : పిడిఎఫ్ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో వెల్లటూరులో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పట్టభద్రులకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తినరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి 2007 నుంచి ప్రజా సమస్యల పైన పోరాడుతున్నారని అటువంటి అభ్యర్థిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు రఘు, మహిళా సంఘం నాయకురాలు సుంకమ్మ, సుబ్బమ్మ, వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ పనుల పూర్తికి
కసరత్తు

- రూ.28 కోట్లతో కాల్వ పనులు
- కుందూ-పెన్నా ఎత్తిపోతలతో ఆయకట్టు స్థిరీకరణ
- తెలుగుగంగ ప్రాజెక్ట్స్ సూపరింటెండెంట్ శారద వెల్లడి

బ్రహ్మంసాగర్ పెండింగ్ పనుల్ని పూర్తి చేయడమే లక్ష్యం. రూ.28 కోట్లతో బ్రహ్మంసాగర్ కెనాల్ మరమ్మతు పనులు పరుగులు పెట్టిస్తున్నాం. దీంతో 1.56 లక్షల పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరందించడంపై దృష్టి సారించాం. ఇందులోభాగంగా కుడి, ఎడమకాల్వల పనుల్ని వేగవంతం చేశాం. ఇందులో ఎడమ కాల్వ పనుల్లో పురోగతి కనిపిస్తోంది. ఇందుకు గానూ జిబిజి, ఓబిసి పనులు చురుకుగా సాగుతున్న నేపథ్యంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నంద్యాల-కడప జిల్లా సరిహద్దు ప్రాంతంలోని 98 కి.మీ నుంచి 108 కి.మీ వరకు కాల్వల పనుల్ని పూర్తి చేస్తే పూర్తి స్థాయి లో ఆయకట్టుకు నీరందించే అవకాశాలు పుష్కలముగా ఉంటాయని పేర్కొంటున్న తెలుగుగంగ ప్రాజెక్ట్స్ సూపరింటెండింగ్ ఆఫీసర్ ఓ.శారదతో ముఖాముఖి...

ప్రజాశక్తి - కడపప్రతినిధి

ముఖా ముఖి..

పెండింగ్ పనుల పురోగతి ఎలా ఉంది?

బ్రహ్మంసాగర్ కుడి, ఎడమ కాల్వల్లోని జిబిసి, ఓబిసి ప్రాంత ల్లోని అక్కడక్కడా ఉన్న పెండింగ్ పనులు వేగవంతం చేశాం. ఇందుకు గానూ జిబిసి కింద 20 వేల ఎకరాలు, ఓబిసి కెనాల్ ప్రాంతంలో 10 వేల ఎకరాలు వెరసి 30 వేల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి రానుంది.

బ్రహ్మంసాగర్ నిల్వ సామర్థ్యం ఎంత?

17 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం 14.01 టిఎంసిల నిల్వ ఉంది. కుందూ-పెన్నా ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఆయకట్టు పూర్తిస్థాయిలో స్థిరీకరణకు అవకాశం ఉంటుంది.

బ్రహ్మంసాగర్ ఆయకట్టు విస్తీర్ణమెంత?

బ్రహ్మంసాగర్ కింద 1.56 లక్షల విస్తీర్ణం ఉంది. ఇందులో 96,500 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. మిగిలిన ఆయకట్టు ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 రిజర్వాయర్లు, ఎడమ, కుడి కాల్వల పరిధిలో ఉంది. ఇందులో జిబిసి, ఓబిసి కెనాల్ ప్రాంతాల్లో పెండింగ్ పనుల్ని పూర్తి చేయడంపై ఆధారపడి ఉంది.

సాగర్ ఆయకట్టు వివరాలు తెలపండి?

బద్వేల్, మైదుకూరు నియోజకవర్గాల పరిధిలోని 11 మండలాల్లో ఆయకట్టు విస్తరించి ఉంది. మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట, బద్వేల్ నియోజకవర్గంలోని బద్వేల్, పోరుమామిళ్ల, కలసపాడు, బి.కోడూరు, గోపవరం, అట్లూరు మండలాల స్నీ కవర్ అవుతాయి.

లైనింగ్ పనుల పరిస్థితి ఏమిటి?

బ్రహ్మంసాగర్ కుడి కాల్వ 15 కిలోమీటర్లు, ఎడమ కాల్వ 58 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రూ.9.7 కోట్లతో ఎడమ కాల్వ లైనింగ్ పనుల్లో 50 శాతం పూర్తి కొనసాగుతోంది. నాలుగు దఫాలుగా పిలిచిన టెండర్లలో జెకె కన్స్ట్రక్షన్ కంపెనీ కాంట్రాక్టును దక్కించుకుని పనులు చేపడుతోంది. రూ.10 కోట్లతో కుడి కాల్వ పనులు చేపట్టాల్సి ఉంది. ఇందులో 700 మీటర్ల ఆక్విడక్ట్ పనులు చేపడితే అట్లూరు మండలంలోని ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.

లీకేజీ మరమ్మతు పనులు ఎంతవరకు వచ్చింది?

బ్రహ్మంసాగర్ లీకేజీ పనులకు రూ.57 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. లీకేజీ ప్రాంతాల్లో 36 పిల్లర్లను ఏర్పాటు చేయడమైంది. అక్కడి నుంచి ముందుకు వెళ్లడానికి పోలవరం అథారిటీ నిపుణుల నుంచి అందే సూచనలు, సలహాలను బట్టి ముందుకు వెళతాం. దీంతోపాటు మరో 100 మీటర్లలో చెమ్మ తగిలిన ప్రాంతాన్ని గుర్తించడమైంది. గ్రౌటింగ్ ప్రక్రియ సహాయంతో చెమ్మను అరికట్టే ప్రయత్నాలు చేపట్టాల్సి ఉంది.

కుందూ-పెన్నా ఎత్తిపోతల పనుల గురించి చెప్పండి?

కుందూ–పెన్నా ఎత్తిపోతల పనులు పురోగతిలో ఉన్నాయి. 56 ఎకరాల భూసేకరణ అనంతరం ఎత్తిపోతల పనులు ఊపందుకునే అవకాశం ఉంది. లిఫ్ట్ పనులను పూర్తి చేసిన అనంతరం ఎనిమిది టిఎంసిలను ఎత్తిపోసే అవకాశం ఉంది.

సర్ప్లస్ గేట్ ఏర్పాటు ఎప్పుడు?

బ్రహ్మంసాగర్ సర్ప్లస్ గేట్ సెంట్రల్ డిజైనింగ్ ఆఫీసర్స్ సర్వే చేసి ప్రతిపాదనలు పంపాం. డ్రాయింగ్ సెక్షన్ నుంచి అప్రూవల్ లభించాల్సి ఉంది.

అక్రమాలను ప్రశ్నిస్తే షోకాజ్ నోటీసులా?

- ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన జిల్లా విద్యాశాఖాధికారి అక్రమాలను ప్రశ్నిస్తే ఉపాధ్యాయ సంఘ నాయకులకు షోకాజు నోటీసులు జారీ చేయడం దారుణమని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ విమర్శించారు. ఆదివారం యుటిఎఫ్ భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాటులో ఇష్టారాజ్యాంగా వ్యవహరించిన విద్యాశాఖాధికారిని ప్రశ్నించిన యుటిఎఫ్ నాయకులకు, అదేవిధంగా ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే కారణాన్ని చూపి మరికొంతమంది ఉపాధ్యాయ సంఘం నాయకులకు జిల్లా విద్యాశాఖాధికారులు షోకాజు నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ఇటీవల విద్యాశాఖాధికారులు ఏదో ఒక కారణంతో ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే పాఠశాలల తనిఖీల పేరుతో ఒకపక్క ఉపాధ్యాయులను వేధిస్తూ, మరో పక్క ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే సాకు చూపి ఉపాధ్యాయ సంఘ నాయకులకు షోకాజు నోటీసులు జారీ చేసి వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. జరగని దానిని జరిగినట్లు సృష్టిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారంటే ఉపాధ్యాయ సంఘాల పట్ల వారి కక్ష సాధింపు చర్యలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా,రూటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సయ్యద్ ఇగ్బాల్ మాట్లాడుతూ పాఠశాలలలోని మిగులు ఉపాధ్యాయులను, సబ్జెక్టు కన్వర్షన్ ఉపాధ్యాయులను అవసరమైన చోట సర్దుబాటు చేయాలని పాఠశాల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఆ మేరకు సీనియారిటీ ప్రాతిపదికన కౌన్సిలింగ్ నిర్వహించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాల్సి ఉండగా, జిల్లా విద్యాశాఖాధికారి అందుకు భిన్నంగా పైరవీలకు తలొగ్గి తన ఇష్టారాజ్యంగా నియమకాలు చేపట్టారని విమర్శించారు. విద్యాశాఖాధికారి వైఖరి వల్ల సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోవడంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పని సర్దుబాటును సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాల్సిందిగా యుటిఎఫ్ నాయకులు ప్రాతినిథ్యం వహిస్తే సమస్యను సామరస్యంగా పరిష్కరించాల్సిన డిఇఒ అందుకు భిన్నంగా నాయకులను ఛాంబర్ నుంచి బయటకు వెళ్ళమనడం తగదన్నారు. డిఇఒ వైఖరి నిరసిస్తూ ఆందోళన చేపడితే పోలీసులను పిలిపించడంతోపాటు, తప్పుడు ఆరోపణలు చేస్తూ షోకాజు నోటీసులు జారీ చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. తక్షణమే ఉపాధ్యాయ సంఘ నాయకులకు ఇచ్చిన షోకాజు నోటీసులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అబ్దుల్లా, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే సాకుతో ఉపాధ్యాయ సంఘాలను వేధించడం సబబు కాదన్నారు. అభ్యర్థులను ప్రతిపాదిస్తూ, బలపరుస్తూ ఓటర్లు సంతకం చేయాల్సి ఉన్నప్పుడు ఓటర్లుగా ఉన్న ఉపాధ్యాయులు హాజరుకాకుండా ఎలా ఉంటారో ప్రభుత్వం, విద్యాశాఖాధికారులే సమాధానం చెప్పాలన్నారు. అధికారులు వేధింపులు మానకపోతే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖాధికారి అక్రమలపై జిల్లా కలెక్టర్‌తో పాటు, పాఠశాల విద్యా కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

మహిళా ఆరోగ్యంతో కుటుంబ సౌభాగ్యం : డిఎంహెచ్ఒ

సైకిల్ ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

మహిళ ఆరోగ్యంతో కుటుంబ సౌభాగ్యం ఏర్పడుతుందని, మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు అన్నారు. ఆదివారం సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త పోటు, డయాబెటిస్, కేన్సర్ తదితర వ్యాధులు శారీరక శ్రమ లేకపోవడం సరైన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల వస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉదయం శారీరక శ్రమతో కూడిన వ్యాయామం సైకిల్ తొక్కడం, వాకింగ్ చేయడం వల్ల రక్త పోటు, డయాబెటిస్ మొదలగు వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని చెప్పారు. సైక్లింగ్ అనేది ఏరోబిక్ వ్యాయామం కాబట్టి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని, గుండెకు ఆక్సిజన్ కలిగిన రక్తాన్ని సరఫరా చేయడానికి ఉపయోగపడుతుందని, రక్తనాళాలు, ఊపిరితిత్తులు బాగు పడతాయని చెప్పారు. కోటిరెడ్డి సర్కిల్ నుంచి సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీకి డాక్టర్ ఎ. ఉమామహేశ్వర్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, డాక్టర్ ఎం.వి.చంద్రారెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారాలోకేష్

నీతి నిజాయితీకే పట్టం కట్టాలి

ఫేక్ పాలనకు స్వస్తి పలుకుదాం

యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-పీలేరు

ప్రస్తుతం ఈ రాష్ట్రంలో తాము చేపట్టినది ధర్మ యుద్ధమని, ఇందులో నీతి, నిజాయితీకే ప్రజలు పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు పేర్కొన్నారు. పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డి రెండుసార్లు గెలిచినా నియోజకవర్గ ప్రజలకు చింతలే మిగిల్చారే తప్ప ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కేవలం ఆయన అధికార ఎమ్మెల్యే మాత్రమేనని ఇక్కడ ఆజమాయిషి చలాయిస్తోంది పాపాల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, హరీష్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. ఆదివారం పీలేరు – చిత్తూరు మార్గంలోని భాస్కర్ ఐటిఐ సమీపంలో ఏర్పాటు చేసిన యువగళం పాదయాత్ర సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో కేవలం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే బాగుపడ్డారని వాపోయారు. నియోజకవర్గంలో రూ.600 కోట్ల వారిలో వారు భాగస్వాములను తెలిపారు. పించ, బహుద, అన్నమయ్య ప్రాజెక్టుల పరిధిలో ఇసుకను దోపిడీ చేసి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. పీలేరు మండలంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులైన వైసీపీ నాయకులు రూ. 500 కోట్లు విలువ చేసే 2వందల ఎకరాల భూమిని రాజేస్తుంటే దాన్ని బయట పెట్టింది తమ యువ నేత పీలేరు నియోజకవర్గం బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అని గుర్తు చేశారు. పీలేరులో 20 ఎకరాల ఏపీఐఐసీ భూములు ఉన్నాయని తాము అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పీలేరు, మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలను కలిపి మదనపల్లి జిల్లాను తీసుకొస్తామన్న హామీ కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన మాటతప్పి ఫేక్ జగన్మోహన్ రెడ్డిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చేవారని విమర్శించారు. కడప జిల్లాకు చెందిన ఓ కంపెనీ ఖాతాలో కనీస నిధులు లేకున్నా వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతామంటూ ముందుకొస్తే దానికి 25 వేల ఎకరాల భూమిని కేటాయించడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిద్ధం కావడం దురదుష్టకరమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. రాష్ట్రంలోని 175 స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మెజార్టీ అందించి నారా చంద్రబాబు నాయుడును మరోసారి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసుకున్నారు.

వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

వర్షపు నీటిని వృధా చేయకుండా వాటిని సంరక్షించుకుని, భూగర్భజలాలు అడుగంటకుండా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ పేర్కొన్నారు. ఆదివారం నేషనల్ వాటర్ మిషన్ మినిస్ట్రీ ఆఫ్ జల్ శక్తి ఆదేశాల మేరకు నెహ్రు యువ కేంద్ర అధ్వర్యంలో కడప నెహ్రు యువ కేంద్ర కార్యాలయం వద్ద క్యాచ్ ది రెయిన్ అన్నే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నెహ్రు యువ కేంద్ర జిల్లా యువ అధికారి హాజరై మాట్లాడారు. వర్షపు బొట్టును కాపాడుదామని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గుణశేఖర్ మాట్లాడుతూ వర్షపు నీటిని వృధా చేయకుండా వాటిని సంరక్షించుకోవడానికి మనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. మీ ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతలు తవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోకుండా చేయగలమన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుట వలన కలిగే ప్రయోజనాల గురించి వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ కార్యాచరణ పై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యువకేంద్రం అధికారి

విధ్వంసకర వైఖరి వల్లే పరిశ్రమలు దూరం

-టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విధ్వంసకర వైఖరి వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడంలేదని, ఉన్నవి దూరమైపోతున్నాయని టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఆదివారం గాయత్రి టవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో పారిశ్రామిక సమ్మిట్ నిర్వహించారని తెలిపారు. ఇందులో పారిశ్రామిక విధానం ప్రకటించలేదని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు ఇలా అయితే ఎలా పెట్టుబడులు పెడతారని ప్రశ్నించారు. రూ.13.40 లక్షల కోట్లు తో 378 ఎంఒయులు చేసుకున్నట్లు ప్రకటన చేశారని చెప్పారు. నాలుగు సంవత్సరాల పాలనలో ఎందుకు వైసిపి ప్రభుత్వం పారిశ్రామిక సమ్మిట్ నిర్వహించలేదని ప్రశ్నించారు. కేవలం ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడానికే అని విమర్శించారు. జగన్ సీఎం గా ఉండడం వల్ల రాష్ట్రానికి ఎవరూ రావడం లేదని తెలిపారు. ఫాక్స్ కాన్ కంపెనీ తెలంగాణకు, కర్ణాటకకు పోయిందని పేర్కొన్నారు. అమర్ రాజా బ్యాటరీల ఉత్పత్తి ఫ్యాక్టరీ తెలంగాణ, తమిళనాడుకు వెళ్లిపోయిందని చెప్పారు. కడప ఉక్కు పరిశ్రమకు సీఎం జగన్ మూడుసార్లు శంకుస్థాపన చేశారని, పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. 2014 –19 సంవత్సరంలో రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయో చెప్పగలమని, వైసిపి నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. విశాఖలో డ్రామా కంపెనీకి హీరో, స్క్రీన్ ప్లే దర్శకత్వం ముఖ్యమంత్రిని ఎద్దేవా చేశారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఏడు రోడ్ల సర్కిల్ దగ్గర ఉన్న జనతా మెడికల్ స్టోర్ ఎదురుగా జమాతే ఇస్లామీ హింద్ కడప శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. నరసింహమూర్తి, సిటీ సెక్రెటరీ పి. ఖాజా మస్తాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరమూ వేసవిలో ప్రజలకు ఎంతో ఉపయోగపడే చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రంలో మినరల్ వాటర్‌తో కూడిన చల్లని కూలర్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. జమాతే ఇస్లామీ హింద్ చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు ఎస్.రియాజ్ బాషా, సభ్యులు వి.ఎస్ రహమతుల్లా, ఎస్.ఖాదర్ వలీ, ఎస్.అక్రమ్ హుస్సేన్, ఎస్.జాకీర్, ఎస్.షాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

కాలేయ వ్యాధులు ప్రమాదకరం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఏ మాత్రం ముందస్తు సూచన లేకుండా వచ్చే వ్యాధులు కాలేయ సంబంధ వ్యాధు లని, వీటిని నయం చేసుకోవడం కంటే జీవన పయనంలో రాకుండా నివారించుకోవడమే సరైన పద్ధతి అని ప్రముఖ హైదరాబాద్ అపోలో వైద్యులు, జాతీయస్థాయిలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు అన్నారు. ఆదివారం ఎల్ఐసి సభా భవనంలో ఏర్పాటు చేసిన 'హెల్త్ టాక్' కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ ఆయన ప్రసంగించారు. మితమైన ఆహారం, సరైన వ్యాయామం, అప్పుడప్పుడు ఇతర పరీక్షలతో పాటు కాలేయ సంబంధమైన పరీక్షలు, హెపటైటిస్ బి వాక్సినేషన్, తాగుడు వంటి దురలవాట్లకు దూరంగా ఉండడం అవసరమన్నారు. మిగతా వ్యాధుల్లాగా ముందస్తు సూచనలు ఉండవని, కాలేయ వ్యాధిగ్రస్తులు చివరి దశలో వైద్యుడిని సంప్రదించి ప్రాణం మీదికి తెచ్చుకుంటారని అన్నారు. పాశ్చాత్య దేశాలలో వలె మన దేశంలో కూడా అవయవ దానం పట్ల చైతన్యం పెరిగితే, కాలేయ సంబంధ మరణాలను తగ్గించవచ్చని అన్నారు. ఎల్ఐసి ఎస్‌డిఎం కె.గిరిధర్ మాట్లాడుతూ ఎల్ఐసి విక్రయిస్తున్న ఆరోగ్య బీమా పాలసీలకు మంచి ఆదరణ ఉందని అన్నారు. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరం బీమా లక్ష్యాలను నెరవేర్చే కృషిలో ఎల్ఐసి ప్రతినిధులు నిమగ్నమై ఉన్నారని, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆఫీస్ సేవల విభాగం మేనేజర్ సత్యనారాయణ సాహు, టీవీ నరసింహారావు, దివాకర్ పాల్గొన్నారు. ఉద్యోగులు. అనంతరం యూనియన్ ప్రతినిధులు అవధానం శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి డాక్టర్ నవీన్‌ని శాలువతో సత్కరించి అభినందించారు. అంతకుముందు డివిజనల్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ఆవరణలో డాక్టర్ నవీన్ పోలవరపు ఒక మొక్కని నాటారు. కార్యక్రమంలో అధికారులు శ్రీదేవి, వెంకటకృష్ణ, నాగేంద్ర పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న డాక్టర్ నవీన్

ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం నూతన కార్యవర్గం

ప్రభుత్వ పెన్షనర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నేక్ నామ్ ఖాన్ కళాక్షేత్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా నాగముని రెడ్డి, పర్యవేక్షకులుగా జి. సుబ్బారెడ్డి వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షులుగా కె. చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్. రామమూర్తి నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి. నాగమణిరెడ్డి, సహాధ్యక్షులుగా జె. రాధాకృష్ణ, కోశాధికారిగా ఎన్. నాగేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. బాల యల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా పి. శ్రీనివాసులు, రంగనాయకులు, చెంచు రెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి తో పాటు 33 మందిని ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్లుగా 30 మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సినంత హక్కులను, బకాయిలను సాధించుకుందామని పేర్కొన్నారు.

వైభవంగా శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని విజయ దుర్గ కాలనీలో శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు జ్యోతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విజయ దుర్గ కాలనీలో ఆది వారం వీధివీధి తిరుగుతూ బాణసంచా పేల్చుతూ జ్యోతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి కి పూజకార్యక్రమాలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ పుష్పాండజ మహర్షి ఆశ్రమం పీఠాధిపతి శ్రీ దివ్య జ్ఞానానందగిరి స్వామి, డిఎస్‌పి వెంకట క్రిష్టారెడ్డి, ఎపి టివికెఎస్ ఎస్. మోడెం వీరాంజనేయ ప్రసాద్ హాజర య్యారు. కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవ కమిటీ నిర్వాహ కులు గోవిందు నాగరాజు, సంగినాథం ఆంజనేయులు, పల్లా రాధాకృష్ణ, యిట్టేవేణు, సిఆర్ఐ సునీల్ జయంత్, పాలకొండ్రాయుడు, చెంగా సంటె య్య, కె. సుబ్బరాజు, కమిటీ సభ్యులు, కడప నగరశాఖ నిర్వ హకులు కళ్యా సుదాకర్, పల్లా నరసింహరావు, సుంకర రామచంద్రుడు టేకూరి సుదర్శన్, మోతుకూరు సుబ్బరాయుడు, చౌడం సూరిబాబు రాయచోటి కార్యవర్గ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవాల్లో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు

డ్రాగా ముగిసిన మ్యాచ్

కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శని, ఆది వారాల్లో నిర్వహించిన అండర్ –16, 19 ఏజ్ గ్రూప్ లీగ్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్ లో టీం– ఏ జట్టు 296 పరుగులు చేసింది. రెండు వికెట్ల నష్టానికి 87 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన టీం –బీ జట్టు 59.1 ఓవర్లలో 235 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని విజయ్ రామ్‌రెడ్డి అద్భుతంగా బ్యాటింగ్‌లో రాణించాడు. 155 బంతులను ఎదుర్కొని 16 బౌండరీలు ఒక సిక్సర్ సహాయంతో 120 పరుగులు చేశాడు. టీం –ఏ జట్టులోని ప్రవీణ్ కుమార్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన టీం– ఏ జట్టు చివరి రోజు ఆట ముగిసిన సమయానికి 44.5 ఓవర్లలో 145 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. ఆ చెట్టులోని ఆదిల్ 25 పరుగులు చేశారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - కడప

వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడు హోదాలో పాదయాత్ర చేసిన సందర్భంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని, అలాగే మెగా డీఎస్సీ నిర్వహిస్తానని, ప్రతి సంవత్సరమూ జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, స్టేట్ మైనార్టీ ఉపాధ్యక్షులు జిలాని బాష పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఎటువంటి ఉద్యోగ కల్పన చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఏర్పడిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు, మెరుగైన పిఆర్‌సి అమలు చేస్తానని, డిఎను సకాలంలో ఇస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హామీలు కురిపించి ఇంతవరకు హామీల నెరవేర్చలేదని వాపోయారు. సమావేశంలో 22న డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వికాస్ హరికృష్ణ

నేడు ఎన్నికల పరిశీలకులు రాక

ప్రజాశక్తి - కడప

కడప, అనంతపురం, కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు ఈనెల 6వ తేదీ సోమవారం జిల్లాకు రానున్నారని కలెక్టర్ వి విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్ , సెక్రటరీ టు గవర్నమెంట్, డిఎడి డాక్టర్ పోలా భాస్కర్, దేవాదాయశాఖ కమిషనర్ ఎం. హరి జవహర్ లాల్ వస్తారన్నారు. కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్‌పిలతో కలసి ఎన్నికల నోడల్ అధికారులతో వారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

డ్రెస్‌వేర్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

కడప నగరం మద్రాస్ రోడ్డు బాలాజీ కాంప్లెక్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన దావూద్ వారి లక్కీ ట్రెంజ్ డ్రెస్ వేర్ కాంప్లెక్స్‌ను, పాత బస్టాండ్ సమీపంలో హరిబాబు పద్మజ ఏర్పాటుచేసిన బాబు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కే సురేష్ బాబు, వైసిపి యువ నాయకులు అహమ్మద్ భాష రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలో నమ్మకాన్ని సంపాదించుకోవాలన్నారు. నాణ్యతను మరువరాదని తెలిపారు. ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు. కార్యక్రమాలలో వైసిపి నాయకులు జమాల్ వల్లి, షఫీ, మల్లికార్జున , అన్సర్,ఉస్మాన్, కరిముల్లా, ఇనాయతుల్ల, భాషా పాల్గొన్నారు.

జయమణి సేవలు మరువలేం

ప్రజాశక్తి - కడప

వ్యాయామ ఉపాధ్యాయరాలుగా జయమణి సేవలు మరువలేమని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) డైరెక్టర్ మైఖేల్ డేనియల్ ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం జయమణి రెండవ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా. ఆంధ్రప్రదేశ్ శాప్ డైరెక్టర్ డానియల్ ప్రదీప్, మాజీ స్టేషన్ మాస్టర్, ఆరోగ్య దాసు మాట్లాడుతూ జయమణి ఉపాధ్యాయురాలుగా సేవలు అందిస్తూ ఆర్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉండి తర్వాత జియోన్ వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్‌గా పనిచేశారన్నారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు. కబీర్ అవార్డు గ్రహీత రాజారత్నం ఐజాక్, మైఖేల్ విజయ్ కుమార్, జె.వి.రమణ, అల్లూరి జోజప్ప, వైసిపి రాష్ట్ర నాయకులు. తుమ్మలకుంట శివశంకర్. ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు. మల్లెం విజయభాస్కర్, బ్రదర్ శ్యాంబాబు, న్యాయవాది, భార్ రవి, బిషప్ డేనియల్, పాస్టర్లు యేసయ్య, అబ్రహాం, పద్మాకర్ ఐజాక్, రాజీవ్ ఐజాక్ మేరీ పాల్గొన్నారు.

సత్కారం పొందుతున్న వెలుతుర్ల నరేంద్రశర్మ

నరేంద్రశర్మకు సామవేద శిఖామణి బిరుదు

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె దేవళాలులో వేద పండితునిగా ఉన్న వెలుతుర్ల నరేంద్రశర్మకు సువర్ణ కంకణం, సామవేద శిఖామణి బిరుదును ప్రదానం చేశారు. సర్ సివి రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రుద్రాక్ష వైభవ ఆధ్యాత్మిక పీఠం వారు ఉగాది మహోత్సవ సంబరాల సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. 8 రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులను సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవనంలో సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా అల్లాడుపల్లె గ్రామ నివాసియైన వెలుతుర్ల నరేంద్రశర్మ సామవేదానికి చేస్తున్న సేవకుగానూ వీరికి ఘనంగా సత్కరించారు. సినీనటుడు సుమన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ అవినాష్‌రెడ్డి రాక

ప్రజాశక్తి - చక్రాయపేట

స్థానిక కడప రోడ్డులోని మధురెడ్డి కల్యాణమండపలంలో సోమవారం ఉదయం వైసిపి గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు, సర్పంచులకు, ఎంపిటిసిలకు, పార్టీలోని ముఖ్య నాయకులకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి మాధవి బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి కోరారు.

అదుపుతప్పిన బోల్తా పడిన కోళ్ల లారీ

అదుపుతప్పి కోళ్ల లారీ బోల్తా

ప్రజాశక్తి - వల్లూరు

మండల కేంద్రమైన వల్లూరులో కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై ఆదివారం కోళ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కి గాయాలయ్యాయి. పుంగనూరు నుంచి ఎర్రగుంట్లకు కోళ్ల లోడుతో వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనం అడ్డురాగా, డ్రైవర్ బ్రేక్ వేశాడు. దీంతో అదుపుతప్పి లారీ బోల్తా పడింది. లారీలో ఉన్న కోళ్లు దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే కోళ్లు చనిపోయాయి. గాయపడిన డ్రైవర్‌ను కమలాపురం వైద్యశాలకు తరలించారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - చాపాడు

ఉపాధి హామీని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు సూచించారు. మండల పరిధిలో అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేసేందుకు అవకాశం ఉందన్నారు. కూలీలు ఈ పనుల్లో ఉపాధి పొందాలన్నారు. నూతన ఆర్థిక సంవత్సరంలో పంట పొలాల్లోని కాలువలో పూడికతీత, చెక్ డ్యాముల వద్ద పూడికతీత, చెరువుల అభివృద్ధి వంటి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాబు కార్డు కలిగిన ప్రతి కూలీకి పని చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఉరుసు ఉత్సవాలను ప్రారంభిస్తున్న బిస్మిల్లా షా ఖాద్రి

ఘనంగా బిస్మిల్లా షా ఖాద్రి దర్గా గంధోత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిద్ధవటం పరకోటలో వెలసి ఉన్న చారిత్రాత్మకమైన హజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గా 258వ గంధోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా మగ్దూం పీర్ ఖాద్రి సాహెబ్ దర్గాలో పూల చాదర్లు సమర్పించి, షీజ్రా ఫాతెహా చేసి ప్రార్థనలు చేశారు. అలాగే వంశపార్యంపరంగా జవహర్ బాషా ఖాద్రి ఇంటి నుండి ఊరేగింపుగా గంధం కళశాన్ని తీసుకొచ్చి దర్గాలో సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ముస్లిం ప్రముఖులు, భక్తాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు.

పాదయాత్రకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

బైక్‌ల్లో వెళుతున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - కలికిరి

పీలేరులో నిర్వహించే లోకేష్ యువగళం పాదయాత్రకు కలికిరి నుండి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అనుచరులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం పీలేరుకు చేరుకున్న లోకేష్‌కు నల్లారి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి ఘన స్వాగతం పలికారు. కలికిరి నుండి ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనీప్ ఆధ్వర్యంలో యువకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు నిజం ఆధ్వర్యంలో 16 గ్రామ పంచాయతీల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరమణారెడ్డి, ధరణి సత్యనారాయణ రెడ్డి, ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అగస్తీశ్వర, మధురెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వల్లూరు

మండల కేంద్రంలోని వల్లూరులో ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని సురేంద్ర (30) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంతో కడప రిమ్స్‌కు తరలించారు. వల్లూరుకు చెందిన లక్ష్మయ్య కుమారుడు సురేంద్ర గణేష్‌పురం నుంచి వల్లూరుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. మృతదేహం వద్ద మృతుడి బంధువులు ధర్నా చేపట్టారు. పోలీసులు సంఘటనాస్థలానికి వెంటనే రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.

వేసవిలో బీళ్లుగా పొలాలు

- ఎండల తీవ్రతతో సాగు విరమించిన రైతులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో వేసవి సీజన్‌లో సాగు చేపట్టిన పంటలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. రైతులు పంటల సాగుకు ఆసక్తి కనపరచడంలేదు. కొంతమంది రైతులు మాత్రమే వరి, మినుము, వేరుశనగ, నూగు, దోస వంటి పంటలు సాగు చేపట్టారు. కెసి కెనాల్‌కు నీరు రెండవ కారుకు వస్తున్నప్పటికీ రైతులు పంటల సాగుకు విముఖత చూపుతున్నారు. వేసవిలో ఎండ తీవ్రతకు దిగుబడులు సరిగా రావని రైతులు సాగుకు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా 21 వేల ఎకరాల సాగు భూమి ఉండగా.. కేవలం 3,500 ఎకరాల్లో మాత్రమే వివిధ రకాల పంటలు సాగయ్యాయి. రబీ సీజన్‌కు సంబంధించి 3,350 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగైనట్లు మండల వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వరి, మినుము, పెసర, మొక్కజొన్న, నూగు వంటి పంటలు రైతులు సాగు చేశారని తెలిపారు. 3,225 ఎకరాలకు సంబంధించి మాత్రమే రైతులు ఇకెవైసి పూర్తి చేశారని తెలిపారు. రబీ సీజన్‌లో 5,349 ఎకరాలు పంటలు సాగు చేస్తారని అంచనాలు వేసినప్పటికీ పూర్తిస్థాయిలో సాగు కాలేదు. మండల పరిధిలో ఎన్.ఓబాయపల్లిలో అధికంగా 511 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. అన్నవరంలో 391 ఎకరాలు, మడూరులో 384 ఎకరాలు, వెదురూరులో 358 ఎకరాలు, చిన్నగురువలూరులో 333 ఎకరాలు పంటలు సాగులో ఉన్నాయి. సిద్ధారెడ్డిపల్లి సోమపురం, మొర్రాయపల్లి, విశ్వనాథపురం, లక్ష్మీపేట, బద్రిపల్లి తదితర గ్రామాల పరిధిలో కెసి కాలువ కింద చాలా వరకు రెండోసారి పంటలు సాగు చేపట్టకుండా విరమించారు.

సిద్ధారెడ్డిపల్లె వద్ద సాగు బీడుగా ఉన్న పొలాలు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విద్య నేర్పిన ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993లో10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అల్లాడుపల్లెలోని టిటిడి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం, ప్రస్తుతం వారిని చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన విద్యార్థులను చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి, జాన్, పుల్లారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

'ఉజ్వల భవిష్యత్ కోసం చదవండి'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా ఉజ్వల భవిష్యత్ కోసం చదవాలని జీవనజ్యోతి విద్యాసంస్థల చైర్మన్ గురుదేవ్ రామ్‌రెడ్డి సూచించారు. స్థానిక టికెఆర్ జీవనజ్యోతి హైస్కూల్‌లో ఆదివారం 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై.అమర్నాథ్‌రెడ్డి, చైర్మన్ గురుదేవ్ రామిరెడ్డి, టికెఆర్ పాఠశాల ఫౌండర్ సదా శివానందరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా వై.అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో అవగాహన చేసుకుంటూ చదివితే ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. భవిష్యత్‌కు పదవ తరగతి ఫలితాలు పునాది లాంటివన్నారు. ఎంత బాగా పునాది వేసుకుంటే విద్యార్థి భవిష్యత్ అంత బాగుంటుందన్నారు. సదా శివానందరెడ్డి, గురుదేవ్ రామిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు డి.చిన్న గురుశేఖర్ యాదవ్ మాట్లాడుతూ చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చేలా చదవాలన్నారు. పది సంవత్సరాల పాటు చదివిన విద్యకు ప్రతిఫలమే ఈ పదవ తరగతిలో మీరు సాధించే మార్కులన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

మాట్లాడుతున్న కరస్పాండెంట్ వై.అమర్‌నాథ్‌రెడ్డి

కబడ్డీ పోటీలో పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం

విన్నర్స్ జట్టుకు గోల్డ్ మెడల్ ట్రోఫీని అందిస్తున్న సూర్య ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు నియోజకవర్గ యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కబడ్డీ పోటీలో పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించగా, రన్నర్‌గా శ్రీవిద్య కాలేజీ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని స్కాలర్స్ పాఠశాలలో ఉదయం 8 గంటలకు యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. పట్టణ పరిధిలోని మొత్తం 20 కబడ్డీ జట్టు పోటీలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన పాలిటెక్నిక్ కళాశాల జట్టుకు గోల్డ్ మెడల్ ట్రోఫీని ఆయన అందించారు. రన్నర్స్‌గా నిలిచిన శ్రీవిద్య జూనియర్ కాలేజ్ జట్టుకు సిల్వర్ మెడల్ బహూకరించారు. విజయం సాధించిన జట్టుకు ఆయన అభినందనలు తెలిపారు. కబడ్డీ పోటీలో యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నక్కలదిన్నె రోడ్డుకు మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నక్కలదిన్నె-వెదురూరు గ్రామాల మధ్య అధ్వానంగా ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టారు. కొన్ని నెలలుగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో స్పందించిన అధికారులు సమస్యను గుర్తించి, మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. నక్కలదిన్నె నుంచి తిప్పిరెడ్డిపల్లి గ్రామం వరకు రూ.9 లక్షలతో మరమ్మత్తులు చేపట్టినట్లు ఎఇ దాదాబాషా తెలిపారు. జెసిబితో దెబ్బతిన్న ప్రదేశాలను తవ్వి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. కొన్ని రోజులుగా దెబ్బతిన్న రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాల పాలయ్యారు. ప్రస్తుతం రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హెల్మెట్, సీటు బెల్టు ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

స్పెషల్ డ్రైవ్‌లో 262 కేసులు : ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్

ప్రజాశక్తి - కడప అర్బన్

హెల్మెట్, సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. వీటిని ధరించడం వల్ల విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌పై ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామసభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతోపాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు ఎస్‌పి తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. కార్లు, జీపులు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలన్నారు. బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతోపాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన తెస్తున్నామన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. తద్వారా ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటుందన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం చోటు చేసుకుంటే ఆ కుటుంబాలు ఆసరా కోల్పోయి రోడ్డున పడుతున్నాయనేది గుర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రహదారి భద్రతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్‌పి వివరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఆయన కోరారు. ఆదివారం స్పెషల్ డ్రైవ్‌లో 262 కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో హెల్మెట్ లేని కేసులు 214, సీట్ బెల్ట్ ధరించని వారిపై 48 కేసులు పెట్టామన్నారు.

నేడు రెండు చేపల చెరువులకు వేలం

నిమ్మనపల్లి : సామకోటవారి పల్లి పంచాయతీ పరిధిలోని రెండు చేపల చెరువులకు సోమవారం ఉదయం స్థానిక సచివాలయం వద్ద ఎంపిడిఒ లీలా మాధవి, సర్పంచ్ మహదేవరెడ్డి ఆధ్వర్యంలో మరువేలం పాటను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగమల్లి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరరాఘవుల చెరువు, చవటరాజుకుంట చెరువులకు మరవేలంను నిర్వహిస్తున్నామని చెప్పారు. జనవరి 25న నిర్వహించిన వేలంలో వీరరాఘవుల చెరువును వై.రమణారెడ్డి రూ.31,500లు దక్కించుకోగా, చవటరాజు కుంట చెరువును సి.మల్లేశ్వర స్వామి రూ.34,500లు కాగా వీరు ఇప్పటివరకు డబ్బులు కట్టలేదని, రెండవ పాటాదారులు కూడా ఆసక్తి చూపకపోవడంతో రెండు చెరువులకు మరువేలం పాటను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొని చెరువులను దక్కించుకోవచ్చని అన్నారు.

విహారయాత్రలో విభిన్న ప్రతిభావంతులు

ప్రజాశక్తి - వేంపల్లె

విహార యాత్రలో విద్యార్థులు

వేంపల్లె, పులివెందుల గ్రామాల్లో ఉన్న భవిత కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతులను ఆదివారం విహార యాత్రలకు తీసుకెళ్లారు. జమ్మలమడుగు సమీపంలో ఉన్న గండికోట ప్రదేశాలను పిల్లలకు చూపించినట్లు ఐఇఆర్‌టి యశోద తెలిపారు. గండికోటను సందర్శించేందుకు స్థానిక ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి బస్సు సౌకర్యం కల్పించగా, భోజనాన్ని సి.రాజుద్దీన్ ఏర్పాటు చేశారన్నారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లల్లో సంతోషం, ఉత్సాహం నింపడం పట్ల ఎంఇఒ వీరారెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు యశోద, ప్రకాశమ్మ, సిజివి సుజాత, ఎంఐఎస్ అబ్దుల్ ఖాదర్, వెంకటేష్, మహేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లక్ష్మీపేటలో పాఠకులతో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి

పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని వినియోగించుకోండి

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాల్లో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న పుస్తక నిక్షిప్త కేంద్రాలను వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారి జె.శివశంకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో నక్కలదిన్నె, గుంత చియ్యపాడు, లక్ష్మీపేట గ్రామాల్లో పుస్తకాలు, వార్తా పత్రికలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పుస్తక నిక్షిప్త కేంద్రం పర్యవేక్షకురాలు హరిత దేవి, పాఠకులు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జి.రవీంద్రనాథ్ శర్మ సౌజన్యంతో మాస్టర్ సింహ డ్యాన్స్ స్టూడియోస్, కడప వారి చిన్నారులచే జానపదం, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కడపలో ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

కడప అర్బన్ : నగరంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఆదివారం శిల్పారామం కళా వేదికపై విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. మిస్బా మూవీస్ పద్మాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగాయి. సినీ, జానపద గీతాలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమాలను శిల్పారామం ఎఒ శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

ఉపాధి పనులు ముమ్మరం

కలకడ : మండలంలో ఉపాధి పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సంబేపల్లి మండలం సోమవరం పంచాయతీ అగ్రహారంలో సుమారు 30 మంది కూలీలు ఉపాధి పనులను నిర్వహించడం విశేషం. స్థానిక పాలకుంట చెరువు సమీపంలో ఉన్న కాలువ పనులను చేస్తూ లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. ఉపాధి పనులతో కూలీలకు చాలా లబ్ధి చేకూరుతున్నట్లు కూలీలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా పనులు ఏమీ లేకపోవడంతో ఈ పనుల ద్వారా మాకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. రోజుకి సుమారు రూ.200లు కూలీ వస్తుందని మెట్లు షర్మిల, ఆసియాలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మదనమోహన, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు

కలకడ : అడవికి నిప్పు పెట్టడం వలన మానవాళికి ముప్పు ఏర్పడక తప్పదు. మండలంలోని స్థానిక కోన, నడిమిచర్ల పంచాయతీలకు మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి మంటలు ఏర్పడ్డాయి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించడానికి అగ్గిపులను ఉపయోగించి నిర్లక్ష్యంగా పడవేయడంతో ప్రస్తుతం ఉన్న ఎండల కారణంగా గడ్డి ఎండిపోవడంతో మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నుండి ఆదివారం రాత్రి అంతా అడవి ప్రాంతం అంతా కాలి బూడిదయ్యాయి. పశుగ్రాసం ఉపయోగపడే గడ్డి సైతం కాలిపోవడమే గాక ,అడవి ప్రాంతంలో ఉన్న వన్యప్రాణులు, సర్పాలు అగ్నికి ఆహుతి కావలసి వచ్చిన దుస్థితి ఏర్పడింది. ఇంత జరుగుతున్నా అటవీ సిబ్బంది మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలువురు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైన అటవీశాఖ అధికారులు స్పందించి అడవికి నిప్పులు ఏర్పడిన వెంటనే మంటలు ఆర్పేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవోపేతంగా పొంగళ్లు

ప్రజాశక్తి - రాజంపేట అర్బన్

మండల పరిధిలోని భువనగిరి పల్లె గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు పొంగళ్ల కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామపెద్దలు పూల హరిప్రసాద్, నామాల రాజా, కావేరి గారి వెంకటరమణ, కంబాయి గారి సుబ్బ నరసయ్య, మన్నేరు లక్ష్మీనరసయ్య, కొమ్మూరు సుబ్బ నరసయ్య గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గంగమ్మ, ఎల్లమ్మ, కనకదుర్గమ్మ, అంకాలమ్మలకు ఆదివారం విశేష అలంకరణలు చేసి అభిషేకము, కుంకుమార్చన నిర్వహించారు.

భక్తులతో పోటెత్తిన నల్ల గంగమ్మ ఆలయం

ప్రజాశక్తి-కలకడ/సంబేపల్లి

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన సంబేపల్లె గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం ఉదయం వేళ నుంచే భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి విశేష పూల అలంకరణలు చేశారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కుబడులు చెల్లించారు. అనంతరం గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నలంగమ్మ తల్లి మమ్మల్ని చల్లగా చూసి దీవించాలి తల్లి అంటూ ముక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.